ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

మంత్రివర్యుల సిబ్బంది - మార్కెటింగ్ & గిడ్డంగులు, పశుసంవర్ధనం, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్యపరిశ్రమ & సహకార శాఖామాత్యుల వారి ఆంతరంగిక కార్యదర్శిగా డెప్యూటేషన్ పై పనిచేస్తున్న శ్రీ బి.ఎస్.వి.ఎస్.ఎస్. రావు, గణాంక అధికారి, ఉప సంచాలకులు గా పదోన్నతిలో మరియు మార్కెటింగ్ & గిడ్డంగులు, పశుసంవర్ధనం, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్యపరిశ్రమ & సహకార శాఖామాత్యుల వారి ఆంతరంగిక కార్యదర్శిగా కొనసాగింపు - ఉత్తర్వులు - జారీ.

సాధారణ పరిపాలన (రాజకీయ.ఎ) శాఖ

జి.ఓ.ఆర్.టి.సంఖ్య.734 **తేదీ:28.03.2019.**

క్రింది వాటిని పరిశీలించండి:

1. సంచాలకులు ప్రజారోగ్యము మరియు కుటుంబ సంక్షేమము, విజయవాడ వారి నుండి అందుకున్న ప్రొసీడింగ్స్.ఆర్.సి.సంఖ్య./ఇ5.బి/2017, తేదీ:06.02.2019.
2. మార్కెటింగ్ & గిడ్డంగులు, పశుసంవర్ధనం, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్యపరిశ్రమ & సహకార శాఖామాత్యుల వారి నుండి నోటు నెం.81/మంత్రి(ఎమ్, డబ్ల్యూహెచ్, ఏహెచ్, డిడిఎఫ్& సహకార)/2019, తేదీ:07.02.2019.

***

ఉత్తర్వు:

పై 1వ సూచికలో, మార్కెటింగ్ & గిడ్డంగులు, పశుసంవర్ధనం, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్యపరిశ్రమ & సహకార శాఖామాత్యుల వారి ఆంతరంగిక కార్యదర్శిగా డెప్యూటేషన్ పై పనిచేస్తున్న శ్రీ బి.ఎస్.వి.ఎస్.ఎస్. రావు, గణాంక అధికారి, ఉప సంచాలకులు గా పదోన్నతి పొంది (వైటల్ స్టాటిస్టిక్స్), ఆర్.డి.ఎం. & హెచ్.ఎస్, గుంటూరు కార్యాలయములో నియమించారు.

2. పై 2వ సూచికలో, మార్కెటింగ్ & గిడ్డంగులు, పశుసంవర్ధనం, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్యపరిశ్రమ & సహకార శాఖామాత్యుల వారు శ్రీ బి.ఎస్.వి.ఎస్. ఎస్. రావు, గణాంక అధికారిని ఉప సంచాలకుల పదవిలో చేరడానికి బదులుగా తన పేషీలో కొనసాగించుటకు మరియు ఉప సంచాలకుల పదవి క్రమబద్ధీకరణకు మరియు ప్రొబేషన్ నిర్ధారణకు ప్రస్తుతము అమలులో ఉన్న నిబంధనలను మరియు జి.ఓ.యంఎస్.నెం.145, సాధారణ పరిపాలన (ఎస్ఇఆర్.డి) శాఖ, తేదీ:15.06.2004 లో సవరించిన ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ అండ్ సబార్డినేట్ సేవా నిబంధనలులోని 11 (బి) నిబంధనను సడలించవలసిందిగా కోరారు.

3. ప్రభుత్వము తగు పరిశీలనానంతరము, శ్రీ బి.ఎస్.వి.ఎస్.ఎస్. రావు గారిని మార్కెటింగ్ & గిడ్డంగులు, పశుసంవర్ధనం, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్యపరిశ్రమ & సహకార శాఖామాత్యుల పేషీలో ఆంతరంగిక కార్యదర్శిగా ఉప సంచాలకులుగా పదోన్నతి తరువాత తేదీ:06.02.2019 నుండి డెప్యుటేషన్ పై కొనసాగుటకు మరియు ఉప సంచాలకుల పదవి క్రమబద్ధీకరణకు మరియు ప్రొబేషన్ నిర్ధారణకు ప్రస్తుతము అమలులో ఉన్న నిబంధనలను మరియు జి.ఓ.యంఎస్.నెం.145, సాధారణ పరిపాలన (ఎస్ఇఆర్.డి) శాఖ, తేదీ:15.06.2004 లో సవరించిన ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ అండ్ సబార్డినేట్ సేవా నిబంధనలులోని 11 (బి) నిబంధనను సడలిస్తూ అనుమతి మంజూరు చేయడమైనది.

(త్రిప్పి చూడుము)

4. అతను ఉప సంచాలకుల పదవిలో ని జీతభత్యాలను డ్రా చేయవచ్చు. అదనంగా, అతను ప్రతి నెల మంత్రి గారి కార్యాలయములో ఉన్నంతవరకు, విధులకు హాజరైనందుకు రూ.600/- (రూపాయలు ఆరు వందలు మాత్రమే) ప్రత్యేక భత్యము డ్రా చేయవచ్చు. డెప్యుటేషన్ పై ఇతని నియామకము పూర్తిగా తాత్కాలికమైనది మరియు అతని సేవలు అవసరం లేదని భావిస్తే, అతని మాతృ శాఖకు తిరిగి పంపచ్చు.

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వులు మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

శ్రీకాంత్ నాగులాపల్లి
ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

క్రింది వారికి:

శ్రీ బి.ఎస్.వి.ఎస్.ఎస్. రావు, ఉప సంచాలకులు, డెప్యుటేషన్ పై మార్కెటింగ్ & గిడ్డంగులు,
పశుసంవర్ధనం శాఖ మంత్రి గారి ఆంతరంగిక కార్యదర్శి.

సంచాలకులు, ప్రజారోగ్యము మరియు కుటుంబ సంక్షేమము, విజయవాడ.

మార్కెటింగ్ & గిడ్డంగులు, పశుసంవర్ధనం శాఖ మంత్రి గారి కార్యాలయముకి.

సాధారణ పరిపాలన (చెల్లింపులు.బి) శాఖకు.

ఉప చెల్లింపులు మరియు ఖాతాల అధికారి, సచివాలయ శాఖ, అమరావతి.

ఎస్ఎఫ్/ఎస్.సి.

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది//

విభాగాధికారి.